ప్రజాశక్తి
శనివారం 25 మార్చి 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

# వైసిపి నుంచి శ్రీదేవి సస్పెన్షన్!

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై చర్యలు
- గుంటూరులో ఎమ్మెల్యే కార్యాలయంపై వైసిపి కార్యకర్తల దాడి
- వెలగపూడిలో దిష్టిబొమ్మ దహనం



**ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి**

తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని వైసిపి నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ గురువారం నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి కాకుండా టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనూరాధకు అనుకూలంగా ఓటు వేసినందుకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంటూ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జలరామకృష్ణారెడ్డి శుక్రవారం సాయంత్రం సచివాలయంలో మీడియా పాయింట్ వద్ద అధికారికంగా ప్రకటించారు. టిడిపి నుంచి కోట్లాది రూపాయిలు తీసుకుని వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేశారని సజ్జల ఆరోపించడం జిల్లాలో కలకలం రేపింది. మరోవైపు గుంటూరులో ఆమె కార్యాలయంలపై వైసిపి కార్యకర్తలు కొంతమంది దాడి చేసి ▶ 2లో



### శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం

**ప్రజాశక్తి - తుళ్లూరు**

ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి దిష్టిబొమ్మను రాజధాని ప్రాంతం వెలగపూడిలో వైసిపి కార్యకర్తలు శుక్రవారం దహనం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీదేవి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారంటూ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దిష్టిబొమ్మ దగ్ధం సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని సీహెచ్ సురేష్, శృంగారపాటి సందీప్‌ను అదుపులోకి తీసుకొన్నారు. అంతకు ముందు మల్కాపురం జంక్షన్ వద్ద శ్రీదేవి దిష్టిబొమ్మను దహనం చేయబోతున్నారనే అనుమానంతో వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శివారెడ్డి, తురకా శ్రీను, తుమ్మూరు రమణారెడ్డి మరికొందరిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# 2024 జూన్ నాటికి గుంటూరు ఛానల్ పనులు పూర్తి

- మండలిలో మంత్రి అంబటి రాంబాబు
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రశ్నలకు సమాధానం
- స్థానిక సమస్యలను ప్రస్తావించిన గుంటూరు, పల్నాడు జిల్లాల ఎమ్మెల్యేలు

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి**

గుంటూరు ఛానల్ పనులు 2024 జూన్ నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. శాసన మండలిలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. గుంటూరు ఛానల్ విస్తరణకు ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఉందా? భూసేకరణకు కేటాయించిన నిధుల పరిణామం ఎంత? ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయి? అని లక్ష్మణరావు ప్రశ్నించారు. భూ సేకరణకు రూ.113.39 కోట్లను కేటాయించినట్టు మంత్రి తెలిపారు. 2024 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ప్రతిపాదించినట్టు తెలిపారు.

**వరికపూడిసెల చేపట్టండి : బొల్లా బ్రహ్మనాయుడు**

అసెంబ్లీలో గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు పలు అంశాలపై స్పందించారు. జీరో అవర్‌లో పలు అంశాలను ప్రస్తావించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వరికపూడిసెల ఎత్తిపోతల పథకం వెంటనే చేపట్టాలన్నారు. రూ.1273 కోట్లు నిధులు కేటాయించినా ఇంత వరకు పనులు ప్రారంభించలేదన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల మాచర్ల, దుర్గి, వెల్దుర్తి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాలకు సాగు, తాగునీటి వసతి వస్తుందన్నారు. బొల్లాపల్లిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. నూజెండ్ల మండలంలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు.

**శంకర్ విలాస్ బ్రిడ్జిని చేపట్టండి : మద్దాలి గిరిధర్**

ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరులోని శంకర్ విలాస్ వద్ద బ్రిడ్జిని విస్తరించాలన్నారు. సిఎం జగన్ ఈ బ్రిడ్జి విస్తరణకు రూ.132 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని వెంటనే ఇందుకు తగినచర్యలు తీసుకోవాలని కోరారు.

**రైతులను ఆదుకోండి: ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. మిర్చి పంట తడిసిపోయిందన్నారు. అధికారులు వెంటనే రైతులకు సాయం అందించాలన్నారు. నర్సరావుపేటలో జెఎన్‌టియు యూనివర్సిటీ భవనాలను ప్రారంభించాలన్నారు.

**విత్తనాలను సరఫరా చేయండి : శంకరరావు**

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఖరీఫ్‌సీజన్ త్వరలో ప్రారంభం అవుతుందని, విత్తనాలు సిద్ధం చేయాలని కోరారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు అందివ్వకపోవడం వల్ల తరచూ నకిలీ విత్తనాలు రంగప్రవేశం చేస్తున్నాయని, గతేడాది అచ్చంపేట మండలం తాళ్లచెరువులో నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోయారని, ఇంత వరకు వారికి పరిహారం రాలేదని చెప్పారు. ఆర్‌బికేల ద్వారా విత్తనాల సరఫరాకు తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు.

# చెరువులో ఈతకు దిగి ఇద్దరు దుర్మరణం

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**



ఘటనా స్థలిలో మృతదేహాల కోసం గాలింపు.. ఇన్‌సెట్‌లో మృతులు ప్రసన్నకుమార్, నాగూల్‌మీరా (ఫైల్)

ఈత సరదా ఇద్దరు స్నేహితుల ప్రాణాలను తీసుకుంది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం జరిగిన ఘటనపై ఎస్ఐ డి.రవీంద్రబాబు వివరాల ప్రకారం.. స్థానిక చినపల్లె ప్రాంతానికి చెందిన చీలి ప్రసన్నకుమార్ (25), మరో ప్రాంతానికి చెందిన షేక్ నాగుల్‌మీరా (22) ఇద్దరూ స్నేహితులు. కారు డ్రైవర్‌గా పని చేసే ప్రసన్నకుమార్‌కు ఏడాది కుమారుడు ఉండగా భార్య మూడోనెల గర్భవతి కావడంతో తాడికొండలోని పుట్టింటి వద్ద ఉంటోంది. ఆమె వద్దకు వెళ్లిన ప్రసన్నకుమార్ గురువారమే ప్రత్తిపాడుకు వచ్చాడు. నాగూల్‌మీరా భవన నిర్మాణ పనులకు వెళు _ంటారు. ఈ క్రమంలో వీరిద్దరూ శుక్రవారం ఉదయం 9.30 గంటలప్పుడు స్థానిక కోండ్రుపాడు మార్గంలోని తాగునీటి చెరువు వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. చెరువులో ఈత కోసమని దూకగా అటుగా పొలం పనులకు వెళ్తున్న రైతు గమనించి చెరువు బాగా లోతుగా ఉంటుందని హెచ్చరించేందుకు చెరువ వద్దకు వెళ్లాడు. అయితే అప్పటికే ఇద్దరూ మునుగుతూ తేలుతూ ఉండడంతో రైతు తాడుకోసమని పక్కనే ఉన్న పశువుల కొట్టం వద్దకు వెళ్లి స్థానికులకూ సమాచారం తెలిపాడు. ఇంతలోనే ఇద్దరూ మునిగిపోయారు. విషయం తెలిసిన స్థానిక పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. స్థానిక ఈతగాళ్లను పిలిపించి అరగంట గాలించగా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో తాడేపల్లి నుండి గజ ఈతగాళ్లను పిలిపించగా వారు అరగంట గాలించి మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత ప్రసన్నకుమార్, ▶ 2లో



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈమని అప్పారావు, తదితరులు

# 5న చలో ఢిల్లీకి తరలిరండి

5 లో

### విద్యుద్ఘాతంతో రైతు, పిడుగుపడి వలస కూలి

# వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృత్యువాత

**ప్రజాశక్తి - కారెంపూడి, వినుకొండ**

విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన కారెంపూడిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మిన బ్రహ్మానందరావు (62) పశువుల కొట్టంలోని ఇనప గర్రును తీస్తుండగా అతి ▶ 2లో



బ్రహ్మనందరావు, దేవేందర్ మృతదేహాలు

# రసాయన కర్మాగారానికి వ్యతిరేకత

**ప్రజాశక్తి - దాచేపల్లి**

నగర పంచాయతీ అయిన దాచేపల్లిలో రసాయనాల ఫ్యాక్టరీ కార్యకలాపాల నిర్వహనను అనుమతించే అంశంపై వ్యతిరేకతన వ్యక్తమైంది. చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అధ్యతన నగరం పంచాయతీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కెమికల్ ఫ్యాక్టరీస్ బిల్లు అంశాన్ని ఎజెండాలో పెట్టగా సభ్యులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ ఈ రసాయన కర్మాగారం వల్ల నడికుడి, ఇరికేపల్లి, గామాలపాడు, నారాయణపురం, దాచేపల్లి గ్రామ ప్రజలు శ్వాస సంబంధిత వ్యాధులు, చర్మవ్యాధులు, మోకాలు నొప్పులు వస్తున్నాయని చెప్పారు. నీరు కలుషితమవుతోందని, కనీసం వాడుకోవడానికీ పనికి రావడం లేదని అన్నారు. వీటిని నిషేధించాలని కోరారు. ఇందుకు మిగతా సభ్యులూ మద్దతు తెలిపారు.




కెమికల్ ఫ్యాక్టరీ వద్దని నగర పంచాయతీ కార్యాలయం ఎదుట పోస్టర్‌ను అంటిస్తున్న కౌన్సిలర్ షరీఫ్

# జైళ్లలో సిబ్బంది కొరత

నిధుల్లేక ఆదాయ మార్గాలపై దృష్టి - జైళ్ల శాఖ డీజీ హాసన్ రజా 2 లో



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ (శనివారం సాయంత్రం) : 6.25
సహరీ (ఆదివారం ఉదయం) : 4.52



## 'అనిశెట్టి - పినిశెట్టి సాహిత్యం - సామాజిక దృక్కోణం

ప్రజాశక్తి - ఎ ఎన్ యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు,ప్రాచ్య భాషా విభాగం ఆధ్వర్యంలో 'అనిశెట్టి - పినిశెట్టి సాహిత్యం - సామాజిక దక్కోణం'అనే అంశం పై యు జి సి రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. సదస్సు ప్రారంభ సభలో విసి పి.రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం ద్వారా సామాజికంగా ఏంతో మార్పుకు కృషి చేసిన అనిశెట్టి- పినిశెట్టి లకు సంబంధించిన ఈ సదస్సు నిర్వహించడం ద్వారా వారి భావ జాలాన్ని సమాజానికి మరింత చేరువ చేసినట్లు అవుతుందని అన్నారు. వారి సాహిత్య విలువల్ని ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా సమగ్రంగా వారి వారి వ్యక్తిత్వ సందర్శనం నూతన దృష్టి కోణంలో ఆవిష్కృతమౌతుందని భావిస్తున్నానని అన్నారు. రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పాల్ సి. హెచ్. స్వరూపరాణి మాట్లాడారు. అనిశెట్టి కుమా రుడు విశ్రాంత అంగ్లోపన్యాసకులు శాంత కుమార్ మాట్లా డుతూ తన తండ్రి నాటక సాహిత్యం సినీ సాహిత్య జీవితం పై పరిశోధన చేసిన సుబ్బారావు, ఈనాడు ఈ సదస్సు నిర్వ హిస్తున్న విశ్వవిద్యాలయం వారు అభినంద నీయులని తన తండ్రిలోని ఉన్నత విలువలను వివరించారు. విభాగ శాఖా ధ్యక్షులు డా ఇ. మాధవి లు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానం

ప్రజాశక్తి-తెనాలి



ఎన్‌సిసి ఎ సర్టిఫికెట్ పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుక్రవారం వాటిని ప్రదానం చేశారు. స్థానిక మారీసుపేట ఎన్‌సిఆర్‌ఎం హైస్కూల్ విద్యార్థులు, 8 ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి ట్రూప్ 113లో ఉన్నారని, 2020-2022 బ్యాచ్‌కు సంబంధించి నిర్వహించిన 'ఎ' సర్టిఫికెట్‌లో ఉత్తీర్ణత సాధించారని ఎన్‌సిసి అధికారి పులి భాస్కరరావు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని పివి సుధారాణి వాటిని బహూకరించారు. ఈ సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులకు ఉద్యోగాలు, కళాశాల, యూనివర్సిటీలలో సీట్ల కేటాయింపులో రిజర్వేషన్లు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి పిఐ స్టాఫ్ పిట్టురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గల్లా జయదేవ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

టిడిపి ఎంపి గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎంపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు తెనాలి శ్రావణ్‌కుమార్, కోవెలమూడి నాని, మహమద్ నజీర్, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. రాష్ట్రంలోని సమస్యలపై ఎప్పటికప్పుడు పార్లమెంట్‌లో గళం విప్పుతూ గుంటూరు అభివృద్ధి పథకంలో తీసుకొని వెళుతున్న జయదేవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, దాసరి రాజామాస్టర్, మద్దిరాల మ్యానీ, అన్నాబత్తుని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

స్థానిక బీసి బాలికల వసతి గృహాన్ని ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రఘురాంనగర్‌లోని బీసీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి, విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భోజనాన్ని పరిశీలించారు.వార్డెన్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రోడ్డులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. నాడు-నేడు రెండో విడత పనులను పరిశీలించారు. తరగతి గదులను తనిఖీ చేశారు. మెను గురించి, విద్యాలయంలో ఉన్న సౌకర్యాలపై బాలి కలతో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిలబస్ గురించి బాలికలతో, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రవీణ్ ప్రకాష్‌కు ఆర్డిఒ రాజకుమారి తహశీల్దార్ కె.నగేష్‌లు పుష్ప గుచ్ఛా లు అందించి స్వాగతం పలికారు.ప్రవీణ్ ప్రకాష్ వెంట ఆర్జేడీ విఎస్ సుబ్బారావు, డిఈవో కె.శ్యామ్యూల్ ఉన్నారు.



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేస్తున్న పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

# పల్లె నిద్రలో సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పల్లెనిద్ర/బడినిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పలు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ వసతి గహాలు,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు గురువారం రాత్రి బస చేశారు. నాడు-నేడు కింద ద్వారా జరుగుతున్న పనులు, పెండింగ్ అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చేపట్టిన గ్రామోదయం కార్యక్రమం ద్వారా చేపట్టిన మండల అధికారుల కమిటి ట్రాన్సెక్ట్ వాక్ పేరుతో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చిన అధికారులతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



సమీక్షా సమావేశంలో కలెక్టర్, అధికారులు

పాఠశాలల్లో పారిశుధ్యంపై ఆరా తీశారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చేరేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఆధార్ అప్ డేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఎత్తు తక్కువ ఉంటే వారితో బాస్కెట్‌బాల్ ఆడించాలని ఆదేశించారు.

## చంద్రబాబును కలిసిన అనురాధ

ప్రజాశక్తి-మంగళగిరి

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుని ఉండవల్లి లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. చేనేత, పద్మశాలి సంఘాల నేతలతో కలిసి వెళ్లిన ఆమె, చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేనేతల పక్షపాతి అని, అఖండ చేనేత జనావళికి అద్భుత కానుకగా అనురాధ విజయాన్ని అందించారని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా నారా లోకేష్ ని అఖండ విజయంతో గెలిపించి ఆయనకు కానుకగా ఇస్తామని అన్నారు.



అంతకుముందు మంగళగిరి నుంచి ర్యాలీగా చంద్రబాబు నివాసానికి చేనేతలు వందలాదిగా చేరుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు, మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, పద్మశాలి సంఘం నేత పంచమర్తి ప్రసాదరావు తదితరులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# జైళ్లలో సిబ్బంది కొరత

### నిధుల్లేక ఆదాయ మార్గాలపై దృష్టి

### జైళ్ల శాఖ డీజీ హాసన్ రజా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



సబ్ జైలు తనిఖీ చేస్తున్న జైళ్ళ శాఖ డీజీ హాసన్ రజా

ఆంధ్రప్రదేశ్ జైళ్లలో సిబ్బంది కొరత ఉందని, 30 శాతం పైగా ఖాళీలు ఉండడంతో భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని ఎపి జైళ్ల శాఖ డీజీ హాసన్ రజా తెలిపారు. సత్తెనపల్లిలో జైలు స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను డీఐజీ డాక్టర్ ఎం.వరప్రసాద్‌తో కలిసి డీజీ హాసన్ రజా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక సబ్ జైలును తనిఖీ చేశారు. ఖైదీల బ్యారక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీ హాసన్ రజా మాట్లాడుతూ రాష్ట్రంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 28 పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో 16 బంకులు పూర్తయ్యాయని చెప్పారు. ఓపెన్ ప్రిజనర్ కింద శిక్షపడిన ఖైదీలతో పెట్రోల్ బంకుల్లో పని చేయిస్తున్నామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో కూరగాయల సాగు ద్వారా రూ.30 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. తమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టామని చెప్పారు. ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగగా సబ్బులు, పేస్టులు, బ్రష్‌లు, పౌడర్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. సబ్ జైలులో రూ.9 లక్షలతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా సిబ్బంది ప్రమోషన్లపై సోమవారం నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రసాద్, సత్తెనపల్లి సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి శ్రీదేవి సస్పెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లెక్సీలను, బ్యానర్లను చించివేశారు. గత ఆరు నెలలుగా తాడికొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండగానే అదనపు సమన్వయకర్తలను నియమిచారు. ఈ ప్రయోగం బెడిసికొట్టింది. శ్రీదేవి లాగానే ఇంకా చాలామంది ఎమ్మెల్యేల మీద వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ఎక్కడా లేనివిధంగా తొలుత ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను అదనపు సమన్వయకర్తను నియమించారు. తరువాత ఆయన్ను మార్పుచేససి కత్తెర సురేష్‌కుమార్‌ను నియమించారు. ఈ పరిణామాలను జీర్ణించుకోలేని శ్రీదేవి కొంత కాలంగా వైసిపిలోనే కొనసాగుతూనే టిడిపి నాయకత్వానికి చేరువయ్యారు. వ్యూహాత్మకంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆమె పావులు కదిపారు.

నాలుగురోజుల క్రితం ఆమె సిఎం జగన్‌తో భేటి అయ్యారు. తనకు అప్పులున్నాయని, ఆర్థిక పరిస్థితి బాగాలేదని గోడు వెళ్లబోసుకున్నారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడం లేదని మళ్లీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదోఒక కీలక పదవి ఇస్తామని సిఎం జగన్ చెప్పారు. అయినా ఆమె సంతృప్తి పడలేదు. సీటు ఇవ్వబోమని చెబుతూనే ఓటు వేయాలని సిఎం ఆదేశించడం శ్రీదేవికి మింగుడు పడలేదు. రాష్ట్రంలో చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై ఆరోపణలు వచ్చినా ఎవరిపైనా చర్య తీసుకోకుండా తననే టార్గెట్ చేయడాన్ని ఆమె తప్పుపడుతున్నారు. కొంత కాలంగా వైసిపి నాయకత్వంతో అంటీముట్టన్నట్టు వ్యవహరిస్తున్న శ్రీదేవి అవకాశంకోసం వేచి చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహించిన షాక్ ఇచ్చారు. నిఘావర్గాలు, పార్టీ బాధ్యులు పలువురు ఆమెపై ప్రత్యేకంగా దృష్టి సారించినా బుధవారం టిడిపి నాయకులతో జరిపిన చర్చలు ఫలవంతం కావడంతో ఆమె వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేసి సంచలనం సృష్టించారు.

## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)

తక్కువ ఎత్తులోనే ఉన్న విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వారు మండిపడ్డారు. ఇంటి పెద్ద మృతితో అతని కుటుంబం కన్నీరు మున్నీరవు తోంది.

మిరప కోతకు వెళ్లి వస్తున్న సమయంలో పిడుగు పడి వలస కూలీ మృతి చెందిన సంఘటన బొల్లాపల్లి మండలం సరికొండ పాలెంతండా వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. కర్నూలు జిల్లా సాతునూరికు చెందిన దేవేందర్ (30), కూలీలతో కలిసి మిరపకోతకు వెళ్లి వస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసి పిడుగు పడడంతో దేవేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కర్నూలు జిల్లా నుంచి సుమారు 150 మంది వెల్లటూరు ప్రాంతానికి మిర్చి కోతల కోసం కొన్నాళ్ల కిందట వలసొచ్చారు. మృతుడు దేవేందర్‌కు ఇద్దరు కుమారులు కాగా భార్య 8వ నెల గర్భవతి.



ప్రసన్నకుమార్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

## చెరువులో ఈతకు దిగి ఇద్దరు దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

నాగూల్‌మీరా మృతదేహాలను వెలికి తీశారు. వీటిని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. మృతుడు ప్రసన్న కుమార్ తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా మృతుల స్నేహితుడు ఒకరు కొద్ది నెలల కిందట క్వారీగుంతలో నీటిలో పడి మృతి చెందాడు.

## గ్రామ పంచాయతీ కార్యాలయము- నేలపాడు
**తెనాలి మండలం, గుంటూరు జిల్లా.**

**ఆర్.ఓ.సి. నెం.02/2023** **టెండరు నోటీసు** **తేది: 24-3-2023**

గుంటూరు జిల్లా తెనాలి మండలం నేలపాడు గ్రామ పంచాయతీ కి ఈ దిగువ తెలిపిన షెడ్యుల్ దాఖలా వస్తువులు / మనిషి సర్వీసు కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 31-3-2023వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖలా ధరావత్తులను చెల్లించి రశీదులను టెండర్లకు జతచేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును మరియు షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును.

**షెడ్యూల్**

| వ.నెం. | సరఫరా వివరము | ధరావత్తు సొమ్ము (ఒక్కొక్క పోస్టునకు) | కాల పరిమితి |
|---|---|---|---|
| 1 | 2023-24 ఆర్థిక సం॥ నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 2 | 2023-24 ఆర్థిక సం॥ నకు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 3 | 2023-24 ఆర్థిక సం॥ నకు చేతిపంపు సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 4 | 2023-24 ఆర్థిక సం॥ నకు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 5 | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండరు స్వీపర్ పోస్టులు (3) మనుషులు సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |
| 6 | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండరు పిడబ్ల్యుఎస్ స్కీమ్ మోటార్ ఆపరేటర్ పోస్టు - (1) మనిషి సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |

**సం//- తుమ్మల ఉమాదేవి,**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ, నేలపాడు**

## గ్రామ పంచాయతీ కార్యాలయము- తేలప్రోలు
**తెనాలి మండలం, గుంటూరు జిల్లా.**

**ఆర్.ఓ.సి. నెం.04/2023** **టెండరు నోటీసు** **తేది: 24-3-2023**

గుంటూరు జిల్లా తెనాలి మండలం తేలప్రోలు గ్రామ పంచాయితీ కి ఈ దిగువ తెలిపిన షెడ్యుల్ దాఖలా వస్తువులు / మనిషి సర్వీసు కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 31-3-2023వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 02.00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖలా ధరావత్తులను చెల్లించి రశీదులను టెండర్లకు జతచేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును మరియు షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును.

**షెడ్యూల్**

| వ.నెం. | సరఫరా వివరము | ధరావత్తు సొమ్ము (ఒక్కొక్క పోస్టునకు) | కాల పరిమితి |
|---|---|---|---|
| 1 | 2023-24 ఆర్థిక సం॥ నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 2 | 2023-24 ఆర్థిక సం॥ నకు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 3 | 2023-24 ఆర్థిక సం॥ నకు చేతిపంపు సామాన్లు సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 4 | 2023-24 ఆర్థిక సం॥ నకు స్టేషనరీ సరఫరా చేయుట కొరకు | రూ.100-00 | 1 సం॥ము |
| 5 | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండరు స్వీపర్ పోస్టులు (5) మనుషులు సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |
| 6 | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండరు పిడబ్ల్యుఎస్ స్కీమ్ మోటార్ ఆపరేటర్ పోస్టు - (1) మనిషి సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |
| 7 | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండర్ కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు - (1) మనిషి సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |
| 8. | 2023-24 ఆర్థిక సం॥ నకు టెండర్ ఎలక్ట్రీషియన్ పోస్టు - (1) మనిషి సర్వీసు కొరకు | రూ. 50-00 | 1 సం॥ము |

నోట్ : గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

**సం//- తుమ్మల ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ, తేలప్రోలు**

## గ్రామ పంచాయితీ కార్యాలయము, వెంకటపాలెం
**టెండరు ప్రకటన** **తేది: 24-3-2023**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, వెంకటపాలెం గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 31-03-2023వ తేదీ మధ్యాహ్నం గం.॥ 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30 ని॥ లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును.ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు.ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ. నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 01. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు | రూ.200-00 |
| 02. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 03. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 04. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట | రూ.100-00 |
| 05. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతిపై పని చేయుటకు పోస్టులు -8 1.స్వీపర్ (కం) డ్రైన్ క్లీనర్ పోస్టులు - 7 2. స్వీపర్ పోస్ట్ -1 | ఒక్కొక్క పోస్టు కి రూ.50-00 |

**(సం॥) యం.శివరామకృష్ణయ్య,**
**పంచాయితీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయితీ, వెంకటపాలెం**

ప్రకటన
**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 216/2019**

బిట్వీన్ :
సురె హేమలత ... వాది
మరియు
కొనకండ్ల కాశీ రామారావు ... ప్రతివాది

**ప్రతివాది :** కొనకండ్ల కాశీరామారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా కానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా కాని ది. 28-3-2023 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొన గలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయటమైనది.

**ఇట్లు**
**ఆర్.సాంబశివరావు,**
**అడ్వకేట్, పిడుగురాళ్ళ.**

ప్రకటన
**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 104/2020**

బిట్వీన్ :
నీరుమళ్ళ వెంకటేశ్వర్లు ... వాది
మరియు
కొనకండ్ల కాశీ రామారావు ... ప్రతివాది

**ప్రతివాది :** కొనకండ్ల కాశీరామారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా కానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా కాని ది. 27-3-2023 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొన గలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయటమైనది.

**ఇట్లు**
**ఆర్.సాంబశివరావు,**
**అడ్వకేట్, పిడుగురాళ్ళ.**

## ఫ్లెక్సీలు చింపిన వారిపై కేసు

**ప్రజాశక్తి-ఈపూరు :** మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో వైసిపి, టిడిపి ఫ్లెక్సీలు చింపివేసిన ఘటన కలకలం రేపింది. టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవాలు జరుపుకుంటూ గురువారం రాత్రి వైసీపీ పార్టీ ఫ్లెక్సీలను చింపి వేయడంతో పాటు సచివాలయం తాళాలు పగుల కొట్టారని గ్రామ సర్పంచ్ పల్లమీసాల చెంచయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా ఫ్లెక్సీలు ఉన్న ప్రాంతంలో సీసీటీవీ పుటేజీని ఎస్సై విప్పర్ల వెంకట్రావు పరిశీలించారు. సీసీటీవీ ఆధారంగా గ్రామానికి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు ఈ ఘటనలో పాల్గొన్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేశామన్నారు. వైసిపి ఫ్లెక్సీ చింపిన వారే టిడిపి పార్టీకి చెందిన ఫ్లెక్సీని చింపి వేశారని ఎస్సై తెలిపారు.

**మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.**
**ఓ.యస్.నెం.35/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు బ్రాంచి. రిప్రజెంటెడ్ బై ఇట్స్. చీఫ్ మేనేజరు, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా .....వాది.
ఎదిరి.
1) గార్లపాటి చిట్టిబాబు,
2) మల్లవరపు చిన్న అబ్బాయి ...... ప్రతివాదులు
**టు,**
**2వ ప్రతి వాది :** శ్రీ మల్లవరపు చిన్న అబ్బాయి, S/o వెంకయ్య, వయస్సు 44 సం॥లు, హోంగార్డు, డోర్ నెం.6-36, వేల్పూరు గ్రామము, శావల్యాపురం మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీవసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకు గాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 2 ప్రతివాది గ్రామములో వుండికూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్ స్టి ట్యూ ట్ సర్వీసెస్ /పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని ది.29-03-2023కి వాయిదా వేసివారు. ఆ రోజు ఉదయం 10.30 గం॥లకు పైకోర్టు వారి ఎదుట మీరుస్వయముగాగాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదా తేది 29.03.2023.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

**ఇట్లు**
**పొందుగల జయరాజు,**
**అడ్వకేట్ & నోటరీ,**
**మార్కెట్ సెంటర్, పొన్నూరు 522124.**

ప్రకటన
**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 27/2020**

బిట్వీన్ :
వెలుగూరి ఆంజనేయులు ... వాది
మరియు
కొనకండ్ల కాశీ రామారావు ... ప్రతివాది

**ప్రతివాది :** కొనకండ్ల కాశీరామారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా కానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా కాని ది. 27-3-2023 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొన గలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయటమైనది.

**ఇట్లు**
**ఆర్.సాంబశివరావు,**
**అడ్వకేట్, పిడుగురాళ్ళ.**

ప్రకటన
**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 120/2021**

బిట్వీన్ :
1. ఉడత విజయలక్ష్మి
2. ఉడత కరుణకర్ ...వాదులు
మరియు
M/s శ్రీలలిత జ్యూయలర్స్ అండ్ అదర్స్ ... ప్రతివాదులు

**ప్రతివాదులు :-**
**1వ ప్రతివాది :** M/s శ్రీ లలితా జ్యూయలర్స్, పిడుగురాళ్ళ, రిప్ బై ఇట్స్ ఎం.జి.పి. కునాగు భాస్కరరావు, తండ్రి : శ్రీ రంగయ్య, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.
**2వ ప్రతివాది :** కునాగు భాస్కరరావు, తండ్రి : శ్రీ రంగయ్య, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.
**3వ ప్రతివాది :** కునాగు రవిప్రసాద్, తండ్రి : శ్రీ రంగయ్య, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.
**5వ ప్రతివాది :** కునాగు సునంద, భర్త : కునాగు భాస్కరరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా కానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా కాని ది. 27-4-2023 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొన గలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయటమైనది.

**ఇట్లు**
**ఆర్.సాంబశివరావు,**
**అడ్వకేట్, పిడుగురాళ్ళ.**

## గ్రామ పంచాయితీ కార్యాలయము, ఉద్దండరాయునిపాలెం
**టెండరు ప్రకటన** **తేది: 24-3-2023**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, ఉద్దండరాయునిపాలెం గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 31-03-2023వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ. నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 01. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు | రూ.200-00 |
| 02. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 03. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 04. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట | రూ.100-00 |
| 05. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతిపై పని చేయుటకు పోస్టులు -01 1.స్వీపర్ (కం) డ్రైన్ క్లీనర్ పోస్టులు - 1 | ఒక్కొక్క పోస్టు కి రూ.50-00 |

**(సం॥) జె.విపిన్‌బాబు**
**పంచాయితీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయితీ, ఉద్దండరాయునిపాలెం**

## గ్రామ పంచాయితీ కార్యాలయము, లింగాయపాలెం
**టెండరు ప్రకటన** **తేది: 24-3-2023**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, లింగాయపాలెం గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 31-03-2023వ తేదీ మధ్యాహ్నం గం॥ 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30 ని॥ లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ. నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 01. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు | రూ.200-00 |
| 02. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 03. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 04. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట | రూ.100-00 |

**(సం॥) జె.విపిన్‌బాబు**
**పంచాయితీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయితీ, లింగాయపాలెం.**

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో.**
**ఓ.యస్. 183/2019**

M/s Sanka Venkateswarlu & Son,
rep by its Partners,
Batchu Durga Prasada Rao,
Kollipara Venkata Phani Ravi Krishna
.. Plaintiffs
Vs
Suryadevara Srinivasa Rao (died) & others
... Defendants

To,
**D2 :** సూర్యదేవర అన్నపూర్ణమ్మ, భర్త : మాధవరావు, డోర్ నెం. 4-42-5బి, అన్నాబత్తుని సత్యన్నారాయణ గారి ఇంటికి దక్షిణపు ప్రక్కరోడ్డు, ఐతానగర్, తెనాలి.

పై నెంబరు దావాలో మీకు దావా నోటీసును పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు దావా నోటీసును ఈ ప్రకటన ద్వారా ఇవ్వవలసినదిగా ఆర్డరు వేస్తూ ది. 06-04-2023కి వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 06-04-2023

**యస్.రామారావు,**
**వాది తరపు అడ్వకేట్, తెనాలి.**

# అసెంబ్లీలో పంటనష్టం ఊసేది?

- పరిహారం కోసం 27న కలెక్టరేట్ వద్ద ధర్నా
- పొలాలను పరిశీలించిన రైతు, కౌలురైతు సంఘాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మండలంలోని రావిపాడు, పాలపాడు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ వర్షాలు రైతుల్ని తీవ్రంగా దెబ్బతీశాయని, ఈ నేపథ్యంలో బాధిత రైతులకు పరిహారం కోసం 27న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో రైతులు, కౌలురైతులు పాల్గొనాలని కోరారు. పంటనష్టంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించాలని, పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేసి వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 45 రోజుల్లోగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పొలాలను అధికారులు అక్కడక్కడా కంటితుడుపు చర్యగా పరిశీలించారేగాని అసెంబ్లీ సమావేశాల్లో దీని ఊసే లేదని విమర్శించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సైతం పొలాలను సందర్శించలేదని అన్నారు. ఇప్పటికే రైతులు వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని, తాజా వానలతో తీవ్రంగా నష్టపోయారని, మిర్చి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మిర్చికి ఎకరాకు రూ.50 వేలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో రైతులు బి.కోటిరెడ్డి, సిహెచ్.రాఘవరెడ్డి, ఎం.రాజేష్, జి.యేసుదానం, బి.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు, జి.పెదసాంబయ్య, పాపారావు పాల్గొన్నారు.


రావిపాడులో దెబ్బతిన్న మొక్కజొన్నను పరిశీలిస్తున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు


రొంపిచర్ల మండలం అన్నవరంలో నేలవాలిన మొక్కజొన్న చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్న యువ రైతు వెంగయ్య


విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

## భవనాలు నిర్మిస్తున్నా సమాచారం లేదా

### చట్టాన్ని అతిక్రమిస్తున్న ఎన్ఎస్‌పి అధికారులు

### దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

సమాచార హక్కు చట్టాన్ని ఎన్ఎస్‌పిఇ అండ్ ఎంఫిష్ట్ ఇరిగేషన్ అధికారులు ధిక్కరిస్తున్నారని, అడిగిన సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారని సిపిఎం నాయకులు అన్నారు. ఈ మేరకు స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంతురెడ్డి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. వినుకొండలోని ఎన్ఎస్‌పి స్థలాల్లో నిర్మాణాలు, స్థలం విస్తీర్ణం, బదలాయింపులు, క్వార్టర్స్ వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్ఎస్‌పి ఇఇకి దరఖాస్తు చేశామని, అయితే తమ వద్ద సమాధానం లేదంటూ ఈనెల 17వ తేదీన ముగ్గురు ఎఇలు కలిసి సమాధానమిచ్చారని చెప్పారు. వారి కార్యాలయంలోని సమాచారం వారి వద్ద లేకుండా ఎలాగని, ఇది చట్ట విరుద్ధమని, దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఎన్ఎస్‌పి కాలనీలో దేవాలయాలు, హాస్పిటల్, గురుకుల పాఠశాల, స్కూల్ అదనపు గదుల నిర్మాణాలు జరుగుతున్నా వాటికి సంబంధించిన వివరాలకు లేవని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఎన్ఎస్‌పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నారని, వీటికి స్థలం కేటాయింపు అనుమతులు ఉన్నట్టు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రత్యామ్నాయం చూపకుండానే ఎన్ఎస్‌పి కాలనీలో నివాసితులను ఖాళీ చేయించారని, క్వార్టర్స్‌ను కూల్చివేసి బాధితులకు అన్యాయం చేశారని చెప్పారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి వినుకొండ పర్యటనలో భాగంగా గతంలో రోడ్ల వెంట ఉన్న చెట్లను తొలగించారని, అయితే దీనిపై ప్రశ్నించగా కోణాగ్రిప్స్ చెట్లు ప్రమాదకరం కాబట్టి వాటిని తొలగించామంటూ ఎమ్మెల్యే ప్రకటించారని, మరి పట్టణంలోని మిగతా ప్రాంతాల్లోని అదే చెట్లను ఎందుకు తొలగించ లేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ఎ.ఆంజనేయులు, తిరుమల లక్ష్మి, మదార్‌వలి పాల్గొన్నారు.

## మద్దతు ధర, కనీస వేతనం కోసం చలోఢిల్లీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఉద్యమించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏప్రిల్ 5న నిర్వహించే చలోఢిల్లీ జయప్రదం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో శుక్రవారం ప్రచారం చేశారు. యడవల్లి, ఈటి కట్టుబడివారిపాలెం, గోపాలవారిపాలెం, మద్దిరాల, బొప్పూడి, మురికిపూడి, పసుమర్తి, రాజాపేట తదితర గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటితోపాటు అనేక కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే చలోఢిల్లీకి అన్ని రంగాల ప్రజలు తరలిరావాలని కోరారు. ప్రచారంలో సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.విల్సన్, ఎస్.లూథర్ పాల్గొన్నారు.



# జనం వద్దకు జాయింట్ కలెక్టర్

### గ్రామోదయంలో భాగంగా కారెంపూడిలో పర్యటన

ప్రజాశక్తి - కారెంపూడి


తండాలో తాగునీటి వృథాను పరిశీలిస్తున్న జెసి శ్యాంప్రసాద్

గ్రామోదయం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమం అవుతుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. గ్రామోదయంలో భాగంగా మండల కేంద్రమైన కారెంపూడిలో జెసి శుక్రవారం పర్యటించారు. ముందుగా తండాను సందర్శించిన ఆయన స్థానికులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్ వద్ద లీకేజీతో నీరు వృథా అవుతోందని చెప్పడంతో పరిష్కారానికి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కొన్నిచోట్ల విధి దీపాలు సరిగా పని చేయటం లేదని చెప్పారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలతో జెసి సమావేశమై పలు సూచనలు చేశారు. ఆదినారాయణ కాలనీలోని తడి-పొడి చెత్త నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారు. నిర్వహణ తీరును పరిశీలించి సర్పంచ్, అధికారులు, సిబ్బందిని జెసి అభినందించారు. ప్రతినెలా జీతాలు సరిగా ఇస్తున్నారా? అని పారిశుధ్య కార్మికులను అడిగారు. అనంతరం వారితోనే కలిసి టిఫిన్ చేశారు.

కబ్జా ఫిర్యాదుల నేపథ్యంలో డొంక పోరంబోకు భూమిని పరిశీలించారు. కబ్జాలేమీ లేవని, భవిష్యత్తులోనూ ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌ను ఆదేశించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల నూతన భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శారదశ్రీనివాసరెడ్డి, జెడ్‌పిటిసి షేక్.షఫీ, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, సర్పంచ్ ఆర్.ప్రమీలభాయి తేజానాయక్, ఎంపిడి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గన్నారు.


అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించిన కాంగ్రెస్ కార్యకర్తలు

## రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు నోటికి నల్ల రిబ్బన్లతో బైఠాయించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గంటా గోపి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై అనర్హత వేటును అన్యాయంగా వేశారని, ఇది బిజెపి కుట్రని అన్నారు. అనర్హత వేటును వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జానీ, పసుపులేటి తిరుపతిరావు, తిన్నలూరి గోపి, రెబ్బవరపు జాను పాల్గొన్నారు

# ఎవరికీ పట్టని రహదార్ల మరమ్మతులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



వేమవరం నుంచి మురికిపూడి మీదుగా సూరవరపుపల్లే, యద్దనపూడి, పర్చూరు, చీరాల రహదారి.. తాతపూడి నుంచి మద్దిరాల మీదుగా సాతులూరు వెళ్లే మార్గం (ఇన్‌సెట్)

ఆ మార్గాల్లో ప్రయాణించి గమ్యస్థానానికి చేరడం ఏమోగాని ఒళ్లు మాత్రం హూనమవుతోందని, వాహనాలూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదార్లు వాపోతున్నారు. సాధారణ రోజుల్లో దుమ్ము కొట్టుకుంటుంటే, వానాకాలంలో రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నారు. అయినా ఈ రోడ్లను బాగుచేయించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు మనసొప్పడం లేదు.

నియోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణానికి చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి రాకపోకలు సాగుతుంటాయి. రైతులు తమ పంటలను అమ్ముకోవాలన్నా, దాచుకోవాలన్నా మార్కెట్, కోల్డ్ స్టోరేజీలకు చిలకలూరిపేటవైపు రావాల్సి ఉంటుంది. అయితే రహదార్లు సరిగా లేక పంట రవాణా ఇబ్బందిగా ఉంటోంది. ఈ ఇబ్బందులు పడలేని అనేకమంది తమ పంటను పొలాల వద్దే తక్కువ ధరకు అమ్ముకుంటున్న సందర్భాలూ ఉన్నాయి.

చిలకలూరిపేట నుంచి ఉప్పుమాగులూరు మీదుగా కోటావారిపాలెం వద్ద అద్దంకి నరసరావుపేట మార్గంలో కలిసే రోడ్లు, చిలకలూరిపేట పట్టణం నుండి ఇంజనంపాడు, మురికిపూడి, కోటప్పకొండ, గోవిందపురం, అప్పాపురం, నాదెండ్ల తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదార్లతోపాటు లింకురోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పరిధిలోని ఈ రహదార్లన్నీ వానొస్తే ఆయా రోడ్లపైన ఉన్న గుంతల్లో నీరు నిలిచి ప్రయాణం కష్టతరమవుతోంది. చిలకలూరిపేట నుండి కోటప్పకొండకు వెళ్లే మార్గానికి మూణ్ణెల్ల కిందట పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు మరమ్మతులు చేయించినా వర్షాలకు అవి మళ్లీ దెబ్బతిని రహదారి దుస్థితి పూర్వ స్థితికే వచ్చింది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ దుస్థితిపై దృష్టి పెట్టాలని రహదార్లను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనివల్ల సాధారణ రాకపోకలతోపాటు రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి, రవాణా చేసుకోవడానికీ ఉపయుక్తమని చెబుతున్నారు.

# 5న చలో ఢిల్లీకి తరలిరండి

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం - కరపత్రాలు పంపిణీ - పోస్టర్ల ఆవిష్కరణ**

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్** : రాజధాని గ్రామమైన ఎర్రబాలెంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు పుతుంబాక అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా వినాశకర విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల చట్టాల జోలికొస్తే ఖబర్దార్ మోడీ అని హెచ్చరించారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యుల రైజ్ చేయాలని కోరారు. బ్యాంకులు, ఇన్సూరెన్స్, రైళ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, గనులు, ప్రభుత్వ రంగ సంస్థలు సర్వం ప్రైవేటీకరణ చేసే విధానాన్ని బిజెపి మానుకోవాలన్నారు. ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భం గా, మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలైన మార్చుకోవాలని, లేదంటే ఈ ప్రభుత్వాన్ని మార్చేస్తామనే నినాదంతో జరుగుతున్న ఢిల్లీ మహా ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అజయ్ కుమార్ కోరారు. ఎర్రబాలెంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో కంపెనీలు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులను కలిసి చలో ఢిల్లీ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు రైతు సంఘం రాజధాని డివిజన్ నాయకులు అత్తలూరి వీర వెంకయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - దుగ్గిరాల** : చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ దుగ్గిరాల ప్రజాసంఘాల కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యకాస గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతు ఉపాధి చట్టానికి గతంలోకంటే నిధులు తగ్గించారని, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిందని 9 సంవత్సరాల క్రితం గ్యాస్ ధర రూ.450 ఉంటే ఈరోజు రూ.1150 పెరిగిందని, పేదవాడు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే ప్రదర్శనలో వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యన్. యోగేశ్వరరావు, వి .సాంబశివరావు సిఐటియు నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మంగళగిరి మండలం ఎర్రబాలెం ప్రచారంలో పి.అజయ్‌కుమార్, ఎం.రవి తదితరులు

**ప్రజాశక్తి-తాడేపల్లి** : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. శుక్రవారం పట్టణంలోని బోటుయార్డు, బోరా కాలనీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సీతానగరం మెయిన్‌రోడ్డు, కెఎల్‌రావు కాలనీ ప్రాంతాల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రూపు సమావేశాల్లో దుర్గారావు మాట్లాడుతూ గ్యాస్, పెట్రల్ దగ్గర నుంచి నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి కె.మేరి, కొండా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కృష్ణానది ఒడ్డున మత్స్యకార కుటుంబాలను కూడా కలిసి చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరారు.

**ప్రజాశక్తి-గుంటూరు** : ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికు మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ నగరంలోని బస్టాండ్ వద్ద గల సివిల్ సప్లైస్ హమాలీ కార్మికులకు, వేళంగిణి నగర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, మిస్సమ్మ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కోటయ్య కొండలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఫిరంగిపురం** :చలో ఢిల్లీ జయప్రదం చేయాలని మండలంలోని పొనుగుపాడులో సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ఎం వలి ప్రసంగించారు.


తాడేపల్లిలో ప్రచారం


గుంటూరులో


ఫిరంగిపురంలో

## జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మానక్‌కు 10 మంది ఎంపిక

**ప్రజాశక్తి-గుంటూరు:** జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మానక్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 23, 24 తేదీల్లో రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మానక్ కాకినాడలో జరిగింది. ఈ ఇన్‌స్పైర్ మానక్‌లో అత్తలూరు జెడ్పీ హైస్కూల్ నుండి ఎ.గోవర్ధననాయుడు, రచ్చమల్లపాడు ఎంపియుపి స్కూల్ నుండి డి.శ్రీవల్లి, అంగలకుదురు జెడ్పీ హైస్కూల్ నుండి వై.ఎల్.దీపిక, నండూరు జెడ్పీహైస్కూల్ నుండి ఎ.విజయ్‌కుమార్, పొన్నూరు మున్సిపల్ హైస్కూల్ నుండి కె.సుబ్బారావు, తక్కెళ్లపాడు జెడ్పీహైస్కూల్ నుండి షేక్.యూసఫ్ అలీషా, పివి పాలెం జెడ్పీహైస్కూల్ నుండి కె.యం.తిరుపతమ్మ, చినలింగాయపాలెం జెడ్పీహైస్కూల్ నుండి వి.అఖిల, మంగళగిరి సికె జూనియర్ కాలేజి హైస్కూల్ నుండి పి.బాజిద్‌బి, కె.స్వర్ణ ఎంపికయ్యారు. ఆయా విద్యార్థులను, వారి గెలుపునకు కృషి చేసిన డిఎస్ఒ మధు కుమార్‌కు ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌జెడి వి.ఎస్.సుబ్బారావు, డిఇఒలు పి.శైలజ, కె.శామ్యూల్, పివిజె రామారావు అభినందనలు తెలిపారు.

## 15 ఏళ్లు దాటితే రెన్యువల్ ఉండదు

**ప్రజాశక్తి-గుంటూరు** : రోడ్డు రవాణా, హైవే మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ మేరకు 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు 2023 ఏప్రిల్ 1 నుండి రెన్యువల్ చేయటం జరగదనిడిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ షేక్. ఖరీంజిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఒక వేళ రెన్యువల్ అయిపోయిన వాహనాలకు 15ఏళ్ల కాలం పూర్తి అయిన ఉంటే అలాంటి వాహనాల రెన్యువల్ ఆటోమేటిక్‌గా రద్దు అయినట్లుగా పరిగణింపబడు తుందన్నారు. శుక్రవారం రాత్రి కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారణకు రవాణా, పోలీస్, ఆర్‌అండ్‌బి శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. 2021 , 2022 సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో జరిగిన రహదారి ప్రమాదాల కంటే ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో జరిగిన రహదారి ప్రమాదాలు తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ,రోడ్డు భద్రతపై పటిష్టమైన చర్యలు పాటిస్తూ ప్రమాదాలు మరింతగా తగ్గేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. 2021 జనవరిలో 101, ఫిబ్రవరిలో 102, మార్చిలో 97 ప్రమాదాలు జరుగగా, 2022 జనవరిలో 80, ఫిబ్రవరిలో 96, మార్చిలో 106 ప్రమాదాలు జరిగినట్లు లెక్కల గణాంకాలు సూచిస్తున్నాయన్నారు. 2023 జనవరిలో 29, ఫిబ్రవరిలో 81, మార్చిలో 57 ప్రమాదాలు నమోదు అయ్యాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్న చర్యలను నేషనల్ హైవేప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం జిల్లా కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ బి.నిర్మలా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిశీలన

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**ప్రజాశక్తి-గుంటూరు**

నిరుద్యోగ సమస్య తగ్గించటానికి పరిశ్రమల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను పరిశ్రమల ఏర్పాటుకు అందించిన దరఖాస్తులను ప్రభుత్వ పాలసీ ప్రకారం పరిశీలించి ఏరకమైన ఇబ్బందులు పెట్టకుండా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ఇన్సెంటివ్‌ల ద్వారా ఆర్థిక సహకారం అందిస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించుకునేలా అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి పరిశ్రమల ఏర్పాటుకు 508 మంది దరఖాస్తులు అందించటం జరిగిందని, వీటిని సంబంధిత శాఖలకు పంపిచంటం జరుగుతుందన్నారు. వీటిలో సరైన సమాచారం పూర్తి స్థాయిలో క్రోడీకరించి 368 దరఖాస్తులు అందాయని, అవసరమైన సమాచారం పొందుపరిచి రెండు వారాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 26 దరఖాస్తులకు రెండు వారాల్లో తనికీలు పూర్తి చేయాలని, మిగిలిన 112 దరఖాస్తులలో పది లక్షల రూపాయలు పైబడిన దరఖాస్తులను పున:పరిశీలన చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు అవసరమైన రుణ సౌకర్యం కల్పించటంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు లీడ్ బ్యాంకు మేనేజర్‌తో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ విజయరత్నం, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఈ.గోపీకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

## హిందూ పార్మసీలో జాబ్‌మేళా

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో చెన్నైలోని ఓమేగా హెల్త్ కేర్, రాజమండ్రిలోని ఓరియన్ సొల్యూషన్స్ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన మెడికల్ కోడర్స్ జాబ్‌మేళాకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలలో 163 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వందమంది రాత పరీక్షలో ఉత్తర్ణత సాధించారు. వీరికి ఫైనల్ ఇంటర్వ్యూ వచ్చే నెలలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపూడిరంగరాజు, డాక్టర్ ఎస్.మధుసూద నరావు, ఫార్మా డి డైరెక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు పాల్గొన్నారు.




## ఎస్‌టిల భూములను రెగ్యులరైజేషన్ చేయాలి

**ప్రజాశక్తి-తాడేపల్లి**

తాడేపల్లి పట్టణంలోని 20, 21, 22, 23 వార్డుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న ఎస్‌టి భూములను రెగ్యులరైజేషన్ చేయాలని నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో 1916లో బ్రిటీష్ ప్రభుత్వం ఎస్‌టిలకు ఈ ప్రాంతంలో క్వార్టర్స్ నిర్మించి వారి జీవనోపాధిఇక కొంత భూమి ఇవ్వడం జరిగిందని చెప్పారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి ఈ భూముల వచ్చాయని చెప్పారు. 1980లో 117 ఎకరాలకు సంబంధించి పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సీతానగరం బోటు యార్డు, ఆశ్రమం వైపు 300 ఎకరాలకు సంబంధించి 110 ఎకరాల అసైన్డ్ భూముల్లో ఎస్‌టిలు ప్లాట్లు వేసుకుని అందులో చిన్నపాటి ఇళ్లను నిర్మించుకుని ఉంటున్నారని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారినా పేదల ఇళ్లకు సంబంధించి రెగ్యులరైజేషన్ పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదల భూములను రెగ్యులరైజేషన్ చేయడంతో పాటు ఇళ్లపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇ.పెంచలయ్య, ఎ.మురళీ, మాజీ సర్పంచ్ యు.కోటేశ్వరరావు, టి.శ్రీను, డి.ఏసు తదితరులు పాల్గొన్నారు.




## అమలుకు నోచని కమిషనర్ ఆదేశాలు

**ప్రజాశక్తి-తాడేపల్లి** : తాడేపల్లిని ఫ్లెక్సీలు లేకుండా ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించిన ఎంటిఎంసి కమిషనర్ శారదాదేవి ప్రకటన కార్యరూపం దాల్చుతుందా అని పట్టణ పౌర సంక్షేమ సంఘం తాడేపల్లి ప్రధాన కార్యదర్శి డి.విజయభాస్కరరెడ్డి సందేహం వ్యక్తం చేశారు. కమిషనర్ ప్రకటన వెలువడి నాలుగు రోజులు పూర్తయినా నేటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ముఖ్యంగా తాడేపల్లి బైపాస్‌రోడ్డు అండర్ పాస్, విఆర్ అపార్టుమెంట్స్, వైసిపి కేంద్ర కార్యాలయం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నేటికీ అలాగే వెక్కిరిస్తున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ, లోటస్ ల్యాండ్ మార్కు, కృష్ణానది కరకట్ట వెంబడి మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నెలల తరబడి అలాగే ఉంచడంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణమవుతున్నాయని చెప్పారు. నగరపాలక సంస్థ అధికారులు త్రికర్ణ శుద్ధిగా తమ విధులు నిర్వర్తించాలని కోరారు. ఎండాకాలం సీజన్‌లో గాలులు విపరీతంగా వీచే ప్రమాదం ఉన్న క్రమంలో భారీ ఫ్లెక్సీలను తొలగించాలని కోరారు.



## దెబ్బతిన్న పంటలకు అధికారుల పరిశీలన

**ప్రజాశక్తి - పెదకూరపాడు**

అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటలను ఉద్యానవన శాఖ అధికారి శ్రీనిత్య శుక్రవారం పరిశీలించారు. మండలంలోని బలుసుపాడులో తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నష్టంపై ఉన్నతాధికారులకు నివేదింకి పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు ఐదుగురు ఎంపిక

**ప్రజాశక్తి - రొంపిచర్ల**

మండల కేంద్రమైన రొంపిచర్లలోని జెడ్‌పి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారని హెచ్‌ఎం షేక్ మొహిద్దీన్ సాహెబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లి శ్రీవిద్య, యిట్టె హేమంత్, ఎం.లక్ష్మీశ్రీకాంత్, ఎ.భార్గవసాయిలక్ష్మీ, ఆర్.భవ్యశ్రీ ఎంపికైనట్లు తెలిపారు. వీరిని హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



## మాచవరం జెడ్‌పి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థినులు..

**ప్రజాశక్తి - మాచవరం**

జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలు పరీక్షలో (ఎన్‌ఎంఎస్‌ఎస్)కు మండల కేంద్రమైన మాచవరం జెడ్‌పి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ప్రతిభ చూపారు. షేక్ సాజియా, బోరోపోగు బ్లేస్సి, బద్దీసెట్టి గంగాహర్షిత ఎన్‌ఎంఎస్‌ఎస్‌కు ఎంపికయ్యారని, వీరికి కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిఏటా రూ.12 వేల స్కాలర్‌షిప్ ఐదేళ్లపాటు వస్తుందని చెప్పారు. వీరిని ఉపాధ్యాయులు హనుమంతరావు, శ్రీనివాసరెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, అంకిరెడ్డి, అంకమయ్య శిక్షణిచ్చారు. వీరితోపాటు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం తాతిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణరాజు, రఘుబాబు, కె.శ్రీనివాసరావు, భాస్కర్, బాలాజీ, సుబ్బారావు అభినందించారు.

## గ్రామీణ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

నిరుద్యోగులకు కంప్యూటర్, ఇతర అంశాల్లో ఉచితంగా శిక్షణిస్తామని జిల్లా వికలాంగుల సంఘం మేనేజర్ చేపర్తి హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, రాష్ట్ర ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజెస్ అండ్ జిల్లా వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 18-35 ఏళ్ల వారు అర్హులని, ఎంఎస్ ఆఫీస్, డిటిపి, ఫొటోషాప్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్‌లలో శిక్షణ ఉంటుందని తెలిపారు. కోర్సు అనంతరం కేంద్ర ప్రభుత్వ జారీ చేసే ధ్రువపత్రాల ద్వారా ఉద్యోగావకాశాలూ పొందొచ్చని సూచించారు. వివరాలకు గుంటూరులోని అరండల్‌పేట 8వ లైన్, స్టేట్ బ్యాంక్ ఇండియా పైన, 9346594659, 0863- 3568851 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# క్షయను ముందుగా గుర్తిస్తే చికిత్స తేలికే




నరసరావుపేటలో ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం

**ప్రజాశక్తి-నరసరావుపేట**

క్షయ ప్రమాదకరమైన వ్యాధే అయినా పూర్తి చికిత్స అందుబాటులో ఉందని, మందులను ప్రభుత్వం ఉచితంగానే అందిస్తుందని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎం అండ్ హెచ్ఒ) డాక్టర్ జి.శోభారాణి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని స్థానిక పల్నాడు రోడ్డులోని పాత ఏరియా ఆస్పత్రి వద్ద జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ పద్మావతి అధ్యక్షత వహించగా జిల్లా వైద్యాధికారి శోభారాణి మాట్లాడారు. జిల్లాలోని ప్రతి పిఎసి, పిహెచ్‌సిలో ఆర్‌టిపిసిఆర్, సిబిఎన్‌ఎటి కిట్లు, డిఎంసిలు అందుబాటులో ఉన్నాయన్నారు. 15 రోజులుగా దగ్గు జలుబు, కళ్లెలో రక్త పడడం, ఛాతిలో మార్పు, బరువు తగ్గుటం వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుని సలహా మేరకు చికిత్స పొందాలని సూచించారు. క్షయ పీడితులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.500 ఆర్థిక సాయం ఇస్తునందని చెప్పారు. ప్రధానమంత్రి టీబీ ముక్త భారత అభియాన్ కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని 1234 మంది దాతలు ద్వారా 1781 మంది టీబీ పీడితులను దత్తత తీసుకొని ప్రతినెలా క్షయ మిత్ర కార్యక్రమం ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. క్షయ వ్యాధి గ్రస్తులను ఇతరులు చులకనగా చూడొద్దని, వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

**ప్రజాశక్తి - వినుకొండ**

పట్టణంలోని 1వ వార్డు బాలిక హైస్కూలు విద్యార్థినులు, ఆస్పత్రి సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుండి స్తూపం సెంటర్ వరకూ ప్రదర్శనగా సాగింది. అనంతరం వైద్యశాల ఆవరణలో విద్యార్థినులు మానవహారంగా ఏర్పడ్డారు. క్షయ లక్షణాలు, నియంత్రణపై సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.బుచ్చిబాబు వివరించారు. డాక్టర్ రజాక్, డాక్టర్ నరేష్, సిబ్బంది సుభాని, రాజేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్**

క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సులువని డాక్టర్ నాగపద్మజ అన్నారు. జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఏరియా వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ నాగపద్మజ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతూ ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రోగాన్ని ప్రథమ దశలోనే గుర్తిస్తే మందుల వాడకంతో పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవచ్చని వివరించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ క్షయ పీడితులకు ప్రతినెలా రూ.700 పౌష్టికాహార కిట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ మహబూబ్ నిష, స్టాలిన్, ఇబ్రహీం పాల్గొన్నారు.



వినుకొండలో విద్యార్థినుల మానవహారం

# ఒక్కరి ప్రాణం కాపాడినా శిక్షణ సాఫల్యమే..

### ప్రథమ చికిత్సపై శిక్షణలో రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి

**ప్రజాశక్తి - నరసరావుపేట**

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రథమ చికిత్స అందించడం ద్వారా వారి ప్రాణాలను నిలిపేందుకు అవకాశం ఉంటుందని రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాల ద్వారా ఒక్కరి ప్రాణం కాపాడినా శిక్షణ లక్ష్యం నెరవేరినట్లేనని చెప్పారు. రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రొంపిచర్ల మండలంలోని అన్నవరం, తుంగపాడు గ్రామాల పరిధిలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కంపెనీ సమావేశ మందిరంలో కంపెనీ సిబ్బందితో పాటు చిలకలూరిపేట సబ్ స్టేషన్‌లోని ఉద్యోగస్తులకు ప్రథమ చికిత్సపై శుక్రవారం శిక్షణిచ్చారు. పట్టణానికి చెందిన వేద హాస్పిటల్ అధినేత డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా పలు అంశాలను వివరించారు. సరైన సమయంలో సరైన విధానంలో ప్రథమ చికిత్స అందజేయడం ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా యుక్త వయసులో కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని, మరణాలు తగ్గించేందుకు వారిని వైద్యశాలకు తరలించేలోపు ప్రథమ చికిత్స చేయడం అవసరమని చెప్పారు. సిపిఆర్ చేసే విధానాన్ని, అందులో పాటించాల్సిన మెలకువలను వివరించారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి, పాముకాటు గురైన వారికి ప్రథమ చికిత్స, కర్మాగారాలలో జరిగే ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలకు విద్యుత్ ఘాతానికి, వడదెబ్బకు గురైన వారికి ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిజిఎం రమేశ్‌రెడ్డి, డిప్యూటీ మేనేజర్ నాగభూషణం, చీఫ్ మేనేజర్ సుబ్బారావు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ క్రాంతి కుమార్‌రెడ్డి

## టిడిపి కార్యాలయంలో వేడుకలు

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్**

ఎమ్మెల్సీ కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి.అనురాధ గెలవడంతో స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ పెదకరిముల్లా మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గాల్లో మూడు స్థానాలను టిడిపికి చెందిన వారు గెలుపొందడంతోపాటు తాజా గెలుపుతో శ్రేణులకు కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. వైసిపి పతనానికి ఇది నాంది అని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారాన్ని సాధిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పి.వెంకట కోటయ్య, షేక్ మస్తాన్‌వలి, చిన అబ్దుల్లా, బి.నాగరాజు, ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

## అనర్హత వేటు అప్రజాస్వామికం : కాంగ్రెస్

**ప్రజాశక్తి - వినుకొండ**

రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికమని, దేశంలో మోడీ కక్షపూరిత పాలన సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్‌కె నాయుడు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అదానీ అక్రమాలను ప్రశ్నిస్తున్న కారణంగానే రాహుల్‌గాంధీపై ఇలా కుట్రపూరిత చర్యలు తీసుకున్నారని, ఈ క్రమంలో పార్లమెంటు నిబంధనలనూ మీరారని ఆరోపించారు. ఈ చర్యలకు కాంగ్రెస్ భయపడదని, ప్రజాక్షేత్రంలోకి వెళ్లి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తీరుతుందని అన్నారు.

## నిబంధనలు మీరి ర్యాంపు నిర్మిస్తే తొలగిస్తాం

**ప్రజాశక్తి - నరసరావుపేట**



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో పరిసరాల శుభ్రత, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 31 వార్డు మహాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. తాగునీటి సమస్యలేమైనా ఉన్నాయా? అని స్థానికులను అడిగారు. నిబంధనలకు విరుద్ధంగా ర్యాంపు నిర్మిస్తే పగులగొట్టిస్తామని చెప్పారు. డ్రెయినేజీ కాల్వల్లో పూడికతీతను పరిశీలించారు. కార్యక్రమంలో డిఇ ఓలేటి శ్రీనివాసరావు, వార్డు ఇన్‌ఛార్జి మీరావలి, టిపిఒ నరసింహారావు, ఎఇఒలు రాములు నాయక్, సువర్ణరాజు శానిటరి ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ షీట్

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీట్ వేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. అ పార్టీకి చెందిన పట్టణ, మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కోసం శుక్రవారం పట్టణానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు.

## తాళ్లూరులో 'గ్రామోదయం'

**ప్రజాశక్తి - పెదకూరపాడు**

గ్రామోదయం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్లూరులో అధికారులు శుక్రవారం పర్యటించారు. గర్భిణులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్లను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించారు. ఎంపిడిఒ నరసింహారావు, డాక్టర్ వెలిగొండ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.



## పది విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

**ప్రజాశక్తి - తెనాలిరూరల్**

ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే టెన్త్ విద్యార్థులు టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణించవచ్చని తెనాలి డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 3 నుంచి 19 వరకు జరగబోవు ఎస్ ఎస్ సి పరీక్షలు నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు తీసుకువచ్చింది. విద్యార్థుల నివాస ప్రదేశాలు నుంచి పరీక్ష వ్రాసే కేంద్రాలు వరకు హాల్ టికెట్ చూపించిన విద్యార్థులకు పల్లె వెలుగు సర్వీసుల్లో ఉచితంగా తీసుకువెళ్లాలని డ్రైవర్లు, కండక్టర్లు కు సూచించారు. విద్యార్థులు వద్ద ఏటువంటి టికెట్ రుసుము తీసుకోకుండా వారి ప్రయాణమంతటిలో సహకరించాలన్నారు. బస్ పాస్ గడువు పూర్తయినా ఉచితంగా వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ షరతులను ఉల్లంఘించి విద్యార్థులకు ఆటంకం కలిగించే కండక్టర్లు, డ్రైవర్లు పై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని డిఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.



## సెక్యూరిటీ గార్డులను తిరిగి పనిలోకి తీసుకోవాలి

**ప్రజాశక్తి-మంగళగిరి**

ఎయిమ్స్ లో తొలగించిన 71 మంది సెక్యూరిటీ గార్డులను తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాలిగోపురం సెంటర్, మెయిన్ బజార్, మిద్ది సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించడం దారుణమైన అన్నారు. కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. పనిలోకి తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసి యేషన్ నాయకులు ఎ. సాంబశివరావు, ఆశీర్వాదం, జి శ్రీనివాస రావు, కె.బుజ్జిబాబు, కె.రాజు మోహన్, టి రాంబాబు, బ్రహ్మయ్య, కే శ్రీనివాసరావు, ప్రభా కర్, ఆది పాల్గొన్నారు.



## పౌరాణిక కళాకారుడు నాగేశ్వరరావుకు సత్కారం

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్ లో శుక్రువారం ఎన్టీఆర్ నటించిన కేడి నంబర్ 1- చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారుడుని సన్మానించే కార్యక్రమంలో పట్టణ పౌరాణిక నాటక కళాకారుడు దానబోయిన నాగేశ్వరరావును శ్రీ గోదాపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు డి ఉమామహేశ్వరరావు, టి సత్యనారాయణ, వైఎల్ చౌదరి, ఎస్ వెంకేశ్వర ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు సత్కరించి జ్ఞాపిక అందించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గున్నారు.

## రంజాన్ నెల ఉపవాసాలు ప్రారంభం

**ప్రజాశక్తి-దుగ్గిరాల**



ముస్లింల రంజాన్ మాసం గురువారం సాయంత్రం నుండి ప్రారంభమైంది. శుక్రవారం నుండి ఉపవాస దీక్ష ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పెద్దలతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

# మోటారు వాహన చట్టసవరణపై అవగాహన

**ప్రజాశక్తి-తెనాలి**

కేసుల సత్వర పరిష్కారానికి, బాధితులకు త్వరితగతిన పరిహారం అందించేందుకే మోటారు వాహన చట్టసవరణలు జరిగాయని 11వ అదనపు జిల్లా జడ్జి జి. మాలతి అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక కోర్టు ఆవరణలో శుక్ర వారం మోటారు వాహన చట్ట సవరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టంలో పలు సవరణలు చోటు చేసుకున్నాయని, వాటిపై ప్రజలకు, సంబంధిత శాఖ అధికారులకు అవగాహన ముఖ్య మన్నారు. ఈ కేసుల్లో బాధితులకు త్వరితగతిని పరిహార అం దించేందుకు, కేసును వేగవంతంగా విచారించేందుకు నూతన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ నెం బరు




సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి మాలతి

0322/2022 ద్వారా వివరించిందన్నారు. కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు, కె.చంద్రశేఖర్, సీనియర్ న్యాయ వాదులు ఎస్.రామకృష్ణ, సోలా శంకర్, ఎం.రంగారావు, షేక్ కాలేషా. ఆర్టీసి డిపోమేనేజర్ రాజశేఖర్, ఎంవిఐ రాఘవరావు, వన్‌టౌన్, త్రీటౌన్ సిఐలు కె.చంద్రశేఖర్, యు.శ్రీనివాసులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ కేతు మజ్దూర్ సెల్ వైస్ చైర్మన్‌గా అంకమ్మచౌదరి

**ప్రజాశక్తి-గుంటూరు**

రాష్ట్ర కిసాన్ కేతు మజ్దూర్ సెల్ వైస్ చైర్మన్‌గా లావు అంకమ్మచౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్.ఉస్మాన్ తదితరులు అంకమ్మ చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని, కానీ దేశంలో 60శాతం ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని బిజెపి నిర్లక్ష్యం చేస్తుందని నాయకులు



అంకమ్మచౌదరిని అభినందిస్తున్న మస్తాన్‌వలి తదితరులు

విమర్శించారు. కార్యక్రమంలో అడ్వకేట్ మంగళపూరి శ్రీనివాసరావు, కరీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు

**ప్రజాశక్తి-తెనాలి**

కాంగ్రెస్ పార్టీని అణగదొక్కేందుకు ప్రధాని మోది కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆరోపించారు. స్థానిక మారీసుపేటలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్ని కల సమయంలో మోదిని విమర్శించారంటూ కేసులో ఇరికించారన్నారు. రాహుల్‌కు జైలు శిక్ష విదిస్తూ కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో అప్పీలుకు అవకాశం ఇచ్చిం దన్నారు. ఇవన్నీ కుట్రపూరితంగా మోపిన కేసులేనని, బిజెపి కుయుక్తులను తిప్పికొట్టే రోజులు



మాట్లాడుతున్న డాక్టర్ చందు సాంబశివుడు

త్వరలోనే ఉన్నా యన్నారు. సమావేశంలో నాయకులు పి.నాగసూర్య శశి ధరరావు, కె.బుల్లియ్య, వై.శివరామకృష్ణప్రసాద్, మేకల చిట్టిబాబు, స్టీవెన్‌బాబు, ఎస్‌కె మాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వ్యవసాయంలో అధునాతన మార్పులు అవసరం

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నట్లు కెఎల్ ఇఎఫ్ వైస్ చైర్మన్ కోనేరు రాజా హరీన్ అన్నారు. కెఎల్ వ్యవసాయ హానర్స్ విభాగం అధ్వర్యంలో సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కెఎల్ ఇఎఫ్ వైస్ చైర్మన్ కోనేరు రాజా హరీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శుక్రవారం వడ్డేశ్వరం క్యాంపస్‌లో 10600 చదరపు అడుగుల విస్తీర్ణంలో సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ ను గుంటూరు జిల్లా ఉద్యానవన వ్యవసాయ అధికారిణి సుజాత లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ గురించి ఉపయోగాలను కెఎల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులకు వివరించారు. కోనేరు రాజా హరీన్ మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతిలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను వ్యవసాయానికి జోడించి రుతు వులతో పని లేకుండా అన్ని కాలాలలో కూడా అన్ని రకాల పంట లను అధిక దిగుబడులతో పండించే విధంగా కెఎల్ వ్యవసాయ కళాశాల అధ్యా పకులు పరిశోధనలు జరుపుతున్నట్లు తెలిపారు. పంటలకు తెగుళ్ల సోకినా, నీరు ఎక్కువగా ఉన్నా లేదా తక్కుగా ఉన్నా గాని కెఎల్ యు విద్యార్థులు పొలానికి అనుసందానం చేసిన ఐఓటి సెన్సార్ పరికరం ద్వారా రైతు మొబైల్ కు మెస్సేజ్ రూపంలో సమాచారం వస్తుందని చెప్పారు. ఏ పం టకు ఎంత నీరు కావాలో అంత నీటినే వినియోగించేలా ఈ టెక్నాలజీ పనిచేస్తుందని వివరించారు.



సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ ను ప్రారంభిస్తున్న జిల్లా ఉద్యానవన వ్యవసాయ అధికారి సుజాత

## ఉర్దూ పాఠశాలలో అధికారి తనిఖీ

**ప్రజాశక్తి-పొన్నూరు రూరల్:** పట్టణంలోని మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠ శాలను ఉపతనిఖీ అధికారి ఎండి ఖాసిం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టిక, ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను పరిశీలించారు. క్రమశిక్షణ గల చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.





## భగత్‌సింగ్‌కు ఘన నివాళి

**ప్రజాశక్తి-మంగళగిరి**

అమరజీవి భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పెదకాకాని సిపి ఎం కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ విజయ్, సెక్స్ నియర్ సందీప్, మహేంద్ర, ఎస్ పార్థసారథి, బి సాంబయ్య, ఎ.నాగేశ్వరావు, పి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోండి

**ప్రజాశక్తి-మంగళగిరి రూరల్**

క్షయ వ్యాధిపై ప్రజ లు అవగాహన పెంచు కోవాలని డాక్టర్ వి. రాజేష్ అన్నారు. ప్రపంచ టీబీడే సందర్భంగా శుక్రవారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సు లో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి సంబంధించిన అన్ని పరీక్షలతో పాటు ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గుతుందన్నారు. జాయిన్ హ్యాండ్స్ టూ ఎండ్ టీబీ అనే నినాదంతో క్షయ వ్యాధి నిర్మూలనకు అందరితో కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా. వైద్య సిబ్బందితో క్షయ వ్యాధి నివారణే మన జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ కె.లక్ష్మీ మనోహర్, ఏఎన్ఎంలు పీఏసీ వాణి, ఎం.కపమ్మ, యు.అరుణకుమారి, వి.జయశ్రీ, పి.గీత, కె.ఝాన్సీరాణి, పి.భువనేశ్వరి, ఎం.శశి పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆంధ్రాప్యారిస్ ఆర్ట్స్ అకాడమి బృందం

## నేడు భక్తి సంగీత విభావరి

**ప్రజాశక్తి-తెనాలి**

తెలుగువారి పండుగలు ఉగాది, శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈనెల 25న భక్తి సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా ప్యారిస్ ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు కానూరి వెంకటరామకృష్ణ శుక్రవారం వెల్లడించారు. స్థానిక అకాడమి కార్యాలయంలో కరపత్రాలను అవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని బోస్‌రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ సినీ, శాస్త్రీయ సంగీత గాయకులు అనిరుధ్ పాల్గొంటారని, కీబోర్డు, తబలా సహకారాన్ని గుంటూరుకు చెందిన జి.సాయి, పి.రమణ అందిస్తారన్నారు. రామలింగేశ్వర భక్త సమాజం సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాకారులు, కళాభిమానులు పాల్గొనాల్సిందిగా కోరారు.

## వర్సిటీని సందర్శించిన రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్లు

ప్రజాశక్తి-ఎఎన్‌యు

రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్లు ఉల్చాల హరి ప్రసాద్ రెడ్డి, శామ్యూల్ జనాధన్ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. వర్సిటీ విసి పి రాజశేఖర్ అభివృద్ధి కార్యక్రమాలను, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సంబంధిత కోర్సులను వివరించారు. విశ్వ విద్యాలయ ఉన్నత విద్యా అభివృద్ధికి, విశ్వవిద్యాలయ పురోభివృద్ధికి తమ వంతుగా సలహాలు సూచనలు ఇస్తామని హరి ప్రసాద రెడ్డి, శామ్యూల్ జనా ధన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రవేశాల సంచాలకురాలు విశ్వ విద్యాలయ పాత్రికేయ విద్యా విభాగాధిపతి డాక్టర్ జీ అనిత, డాక్టర్ జె.మధుబాబు, ఆచార్య జీ.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను నిత్యం అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి-ఎఎన్‌యు


జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విసి తదితరులు

శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న పురోగతి ఫలితంగా సులభతర అంతర్జాతీయ వ్యాపారం సాధ్యమైందని అచ్యార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి అచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగం నేతృత్వంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ బిజినెస్ అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సును శుక్రవారం ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయంగా జరుగుతున్న మార్పులను నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. ఈ తరహా సదస్సులు కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెంపొందించటానికి ఉపకరిస్తాయని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇప్పుడు ప్రతి విషయంలోనూ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. సదస్సు సంచాలకులు, విశ్వవిద్యాలయం కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి అచార్య ఆర్. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా వ్యాపార అవకాశాలకు కొదవ లేదని, సరైన సమయంలో సరైన వేదిక నుండి వాటిని నిర్వహించగలగాలని తెలిపారు. సుస్థిరతకు మార్గం చూపే సృజనాత్మక ఆలోచనలకు కొదవ లేదన్నారు. ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్ ఆచార్య నరసింహన్ రవిచంద్రన్ మాట్లాడుతూ సాంకేతికలో వచ్చిన మార్పులు ప్రపంచగతినే మార్చివేస్తున్నాయన్నారు. వినియోగదారుని అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ వ్యాపార పోకడలు నిత్యం నూతనత్వాన్ని అపాదించుకుంటున్నాయన్నారు. సేవారంగం ప్రపంచాన్ని శాసిస్తుందని, సగటు మనిషి వ్యయం ఊహించని విధంగా మారిపోతుందని, తదనుగుణంగా మరిన్ని సేవలను వినియోగదారుడు ఆశిస్తున్నాడని అన్నారు.

## మానవ జీవనానికి భౌతికశాస్త్రం మూలం

### విజ్ఞాన్ సదస్సులో శాస్త్రవేత్త ప్రొఫెసర్ అనిల్ కె. భట్నాగర్

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ప్రొఫెసర్ భట్నాగర్

భౌతిక శాస్త్రంలో శాస్త్రవేత్తలు, నిపుణులు చేసే సూచనలు ఆ రంగంలో విద్య, పరిశోధనలకు దిశా నిర్దేశం చేసేందుకు దోహదం చేయాలని పాండిచ్చేరి యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్, హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఎన్‌ఏఎస్ఐ హానరరీ సైంటిస్ట్ ప్రొఫెసర్ అనిల్ కె.భట్నాగర్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫంక్షనల్ మెటీరియల్స్' అనే అంశంపై రెండ్రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ శుక్రవారం ప్రారంభమయ్యింది. ప్రొఫెసర్ భట్నాగర్ మాట్లాడుతూ మానవ జీవనానికి ఫిజిక్స్ మూలమని, దానిపై విరివిగా పరిశోధనలు జరగాలని సూచించారు. విద్యార్థులు సంబంధిత సబ్జెక్టుల్లో వస్తున్న నూతన అంశాలు, ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. ఏ వస్తువునైనా బహుముఖ ఉపయోగాలు కలిగిన వస్తువుగా రూపొందించడంపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. నిత్యం మనం ఉపయోగించే వస్తువులు ఏ మెటీరియల్‌తో తయారు చేశారనే విషయాలను అధ్యయనం చేయాలన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ వి.వి.ఎస్.ఎస్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌కు ప్రాధాన్యత గణనీయంగా పెరిగిందన్నారు. మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌ను మరింత ప్రయోజనకరంగా సమాజానికి అందుబాటులోకి తెచ్చేందుకు విద్యార్థులు కషిచేయాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.

## చంద్రబాబును కలసిన ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపు నేపథ్యంలో టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కలిసి అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసిపి అరాచకాలపై పోరాడేందుకు సిద్ధమయ్యారని, రాబోయే సాధారణ ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని నరేంద్ర కుమార్ అన్నారు. ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు సమస్యలకు అనుగుణంగా పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సన్నదంగా ఉన్నాయని తెలిపారు. 2019లో 151 సీట్లతో భారీ ఆదిక్యంతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రజలను పట్టిపీడించేందుకు, తమ అరాచకాలతో రాష్ట్ర ప్రజలను వేధింపులకు గురిచేసేందుకు సిద్ధమైందని, రాష్ట్రంలో అరాచకాలు రాజ్యమేలుతున్నాయని ఆయన ఈ సందర్భంగా ధ్వజమెత్తారు.

# క్షయ గురించి భయం అవసరం లేదు

### నగరంలో అవగాహన ర్యాలీ, సభలో వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు



ర్యాలీలో పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఒ, ఇతర అధికారులు, విద్యార్థులు

ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా టిబి నివారణ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం నుండి మెడికల్ కాలేజి మీదుగా జిజిహెచ్ వరకూ నిర్వహించిన ఈ ర్యాలీని తొలుత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్‌లో నిర్వహించిన సభలో డాక్టర్ శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో క్షయ గురించి ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదని, అన్ని ప్రభుత్వ వైద్యశాలలలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచితంగానే అన్ని మందులు అందజేస్తున్నారన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి నివారణ అధికారి డాక్టర్ బండారు సుబ్బారావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పేషెంట్‌కు దాతల ద్వారా వచ్చిన ఆర్థిక సహకారంతో నెలకు సుమారు రూ.700 రూపాయల విలువచేసే పోషక ఆహార పదార్థాల కిట్‌లు పేషెంట్లకు వాళ్ల నివాసం దగ్గరే అందచేయటం జరుగుతుందన్నారు.జిల్లాలో 2125 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతిఒక్క క్షయ పేషెంట్‌కు ప్రతినెల క్రమం తప్పకుండా పోషక ఆహార పదార్థాల కిట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రముఖ పల్మనాలజిస్ట్, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ జి.బాబురావు మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు, సాయంత్రం పూట జ్వరము, బరువు తగ్గిపోవటం, ఆకలి మందగించటం, నోటి ద్వారా తగ్గినప్పుడు రక్తపు చారలు కనిపిస్తే వెంటనే తమకు దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు, చిన్న పిల్లలకు, వద్ధులకు వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, కావున వారు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మానాయక్ భూక్య, నేషనల్ హెల్త్ మిషన్ డిపిఎంఒ డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆలపాటి శ్రీమన్నారాయణ, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ మధుసూదన్ రావు, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం మేనేజర్ లంకపల్లి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.


# సిఎంఎ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మీ

**ప్రజాశక్తి-గుంటూరు :** ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఫైనల్, సిఎంఎ ఇంటర్ పరీక్షా ఫలితాలలో శ్రీమేధ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు, ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని శ్రీమేధ చైర్మన్ సి.ఎ.అన్నానందకిషోర్ తెలియజేశారు. సిఎంఎ ఫైనల్ ఫలితాలలో ఆలిండియా స్థాయిలో సి.లక్ష్మీకాంత్ 14వ ర్యాంకు, ఎం.అంజలి 49వ ర్యాంకు సాధించినట్లు వెల్లడించారు. సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో 7వ ఆలిండియా ర్యాంకులు సాధించటం గర్వకారణ మని నందకిషోర్ అన్నారు. సిఎంఎ ఇంటర్‌లో ఎస్.శివారెడ్డి 3వ ర్యాంకు, టి.రోహిత్ 22వ ర్యాంకు, పి.మణికంఠలక్ష్మి 24వ ర్యాంకు, పి.లోకేష్ 38వ ర్యాంకు, ఎ.వెంకటసాయి వర్షిత్ 40వ ర్యాంకు, కెవిఎల్ ప్రత్యూష 45వ ర్యాంకు, యం.సువర్చలాదేవి 47వ ర్యాంకు సాధించారని తెలిపారు. సిఎంఎ ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మార్చి 27వ తేదీ నుండి సిఎంఎ ఫైనల్ క్లాసులు, సిఎంఎ ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించని వారికి మార్చి 27వ తేదీ నుండి స్టడీ హవర్స్ అండ్ రివిజన్ ఎగ్జామ్స్ ప్రారంభం అవుతాయని ఛైర్మన్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అన్నా నందకిషోర్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా శ్రీలక్ష్మీ మెమెంటోలు అందజేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలకూ పన్నుపై వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-గుంటూరు


అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్

రాష్ట్ర ప్రభుత్వం ఏక మొత్తంగా చెల్లించే ఆస్తి, ఖాళీ స్థల పన్నుపై వడ్డీని మాఫీ చేస్తూ ఇచ్చిన అవకాశాన్ని ప్రభుత్వ కార్యాలయాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు నగరంలోని పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పన్ను చెల్లింపు, పన్ను రాయితీపై ఆయా డిపార్ట్మెంట్ అధికారులకు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు పన్ను చెల్లించి వడ్డీ రాయితీని పొందాలన్నారు. ఇప్పటికే నగరంలోని అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు పన్ను బకాయి నోటీసులు జారీ చేశామని, ప్రత్యేకంగా పెద్ద మొత్తంలో బకాయి ఉన్న కార్యాలయాలకు డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు కూడా వెళ్లి బకాయిల చెల్లింపు, వడ్డీ రాయితీపై వివరిస్తున్నారన్నారు. పన్ను రాయితీ అవకాశం మళ్లీ రాకపోవచ్చని, కనుక నగరపాలక సంస్థకు పన్ను బకాయి ఉన్న సంస్థలు అవసరమైతే ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించుకొని పన్ను చెల్లించాలని, లేకుంటే ఏప్రిల్ 1 నుండి వడ్డీతో కలిపి చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.

### పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష

నగరంలో విస్తరణ పనులు చేపట్టిన రోడ్లలో జిఎంసి నుండి పెండింగ్ పనులు రెండ్రోజుల్లో పూర్తి చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇవ్వటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారుల సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పెద పలకలూరు, నందివెలుగు, కుగ్లర్ హాస్పిటల్, ఏటి అగ్రహారం రోడ్లు దాదాపు పూర్తి అయిందున పెండింగ్ పనులు ఏమైనా ఉంటే 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన ప్రాంతాల్లో డ్రైన్ల నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విస్తరణ జరిగిన ప్రాంతాల్లో టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి ఆధార్ సీడింగ్, ఇతర సాంకేతిక పనులు పూర్తి చేయాలని టిపిఎస్‌లను ఆదేశించారు. చిన్నేరుకుంట, గడ్డిపాడు చెరువు చుట్టు పక్కల ఆక్రమణలను తొలగింపునకు నోటీసులు జారీ చేయాలన్నారు. మీడియా డివైజ్ బకాయిల వసూళ్ళలో పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రేడ్ లైసెన్స్ లేకుంటే చర్యలు

డి అండ్ ఒ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే షాప్‌లు సీజ్ చేయటంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలో వార్డు సచివాలయాల వారీగా అడ్మిన్, శానిటేషన్ కార్యదర్శులు సచివాలయ పరిధిలోని వ్యాపార వాణిజ్య సంస్థలను ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నదీ లేనిది, రెన్యువల్, ట్రేడ్ ఫీజులు చెల్లింపుపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డ్రైవ్‌లో భాగంగా మంగళదాస్ నగర్‌లో ఓ చికెన్ షాప్ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, పాత బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు చేసుకోవడం గమనించి శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇనస్పెక్టర్ శ్రీనివాసరావు, శానిటేషన్ కార్యదర్శులు సదరు షాప్‌ని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా షాపులు, వాణిజ్య సంస్థల లైసెన్స్‌ల వివరాలు తీసుకుంటున్నామని, అవి అందిన వెంటనే చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు.